భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL

20, డిసెంబర్ 2025, శనివారం | భారత్ సమాచార్

# ఆదోనిని జిల్లా కోసం జనసేన నాయకులు నిరాహార దీక్ష




**భారత్ సమాచార్, కర్నూలు జిల్లా:** ఆదోని జిల్లాగా చేయాలనే డిమాండ్‌తో ఆలూరులో 9వ రోజు రీలే నిరాహార దీక్షను జనసేన పార్టీ నేతలు కొనసాగించారు. ప్రజలు, ప్రజాసంఘాలు, రాజకీయ, విద్యార్థి, ఉద్యోగ, వ్యాపార సంస్థలు మద్దతు తెలపాలని ఆలూరు జేఏసీ నాయకులు కాకా భూపేష్, ఎమ్మార్పీఎస్ కత్తి రామాంజనేయులు, ఎల్లప్ప, చాపల గోపాల్, చంద్రకాంత్ రెడ్డి పిలుపునిచ్చిన నేపథ్యంలో శనివారం ఆలూరు నియోజకవర్గ ఇంఛార్జి తిర్నేకల్ వెంకప్ప ఆదేశాల మేరకు జనసేన నాయకులు దీక్షలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చిప్పగిరి మండల అధ్యక్షుడు కే.చిరంజీవి, ఐటీ కోఆర్డినేటర్ రంజిత్, ఆలూరు మండల అధ్యక్షుడు చత్రపతి, రిటైర్డ్ హెడ్‌మాస్టర్ ఉచ్చీరప్ప, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సరోజమ్మ, హాలహర్వి మండల అధ్యక్షుడు చంద్ర, ఆస్పరి మండలానికి చెందిన సోమశేఖర్, పరమేష్, వీరేష్‌తోపాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

© 2025 Bharath Samachar